క్రీడలతో మానసికోల్లాసం

పెద్దకొత్తపల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10 : మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కబడ్డీపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడాపోటీల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, మాజీసర్పంచ్ వెంకటేశ్వరరావు, సత్యం, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు ఉన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని తూడుకుర్తి నుంచి భాగ్యనగర్ కాలనీ వరకు మంజూరు చేసిన బీటీ రోడ్డుపనులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ. కోటితో బీటీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ కోటయ్య, కరుణా కర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెద్దాపూర్ నుంచి బొందలపల్లి వరకు బీటీ రోడ్డుకు పనులను సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, కోటయ్య, నాగేశ్, మాధవరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

అదనపు గదులకు భూమిపూజ

బిజినేపల్లి, ఫిబ్రవరి 10 : మండలంలోని వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపుగదులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అదేవిధంగా వెంకటేశ్వరస్వామి ఆలయం, నవోదయ పాఠశాలకు వేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ జవహర్‌బాబు, నరేందర్‌రెడ్డి, రాములు, భాస్కర్‌కుమార్, భాస్కరాచారి, భారతి, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఉద్యోగులు

ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10: జిల్లా తరపున రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి, జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు ఎంపికైన వివిధ శాఖల ఉద్యోగ క్రీడాకారులను సోమవారం కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయి పోటీలను జనవరి 23, 24 తేదీల్లో నిర్వహించగా ఎంపికైన వారి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జాతీయస్థాయికి ఎంపికైన వారిలో అథ్లెటిక్స్‌కు డి.ఆంజనేయులు, మహేశ్, ఎన్.గోపాల్, లక్ష్మణ్, ఎం.చంద్రకళ, ఖోఖోకు జె.లక్ష్మి, వాలీబాల్‌లో సతీష్ కుమార్, జ్యోతి, పి.జ్యోతి, వెయిట్ లిఫ్టింగ్‌లో జాను ఎంపికయ్యారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఏవో

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి10: ఫర్టిలైజర్ దుకాణదారులు తమ వద్దకు వచ్చే రైతులకు నాణ్యమైన మందులు, ఎరువులను విక్రయించాలని ఏవో కృష్ణయ్య సూచించారు. సోమవారం పట్టణంలోని ఐదు ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. విక్రయించే ప్రతి వస్తువు ఆధార్ కార్డు జిరాక్స్‌తో రైతులకు అందించాలన్నారు. మందులు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రశీదును కచ్చితంగా అందించాలన్నారు. సరుకుల స్టాక్ రిజిస్టర్‌తోపాటు విక్రయించే రిజిస్టర్‌ను షాప్‌లో ఉంచుకోవాలన్నారు. వారి వెంట ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న గ్రామ పెద్దలు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 10: మండలంలోని దేవుని తిర్మలాపూర్‌లో జిల్లా స్థాయి కబడ్డీపోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని సమీప గ్రామాల ప్రజలతో పాటు జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడలతో ఒత్తిడిని జయించవచ్చునని కబడ్డీ పోటీల నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో భాస్కర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని మంతటి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు.. డీఈవోగా అనిరుధ్, ఎంఈవోగా అక్షిత, హెచ్‌ఎంగా సాక్షిత, 15 మంది ఇతర ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమానికి ఎంఈవో భాస్కర్ రెడ్డి, మంతటి కాంప్లెక్స్ హెచ్‌ఎం తిరుపతి రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దీపిక, రాఘవేందర్‌గౌడ్, హెచ్‌ఎం కందూరి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ బదావత్ సంతోష్



దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10: ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంతో కలిసి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపుతామని, వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 32 దరఖాస్తులు రాగా అందులో రెవెన్యూశాఖకు సంబంధించి 7కాగా, మిగతావి ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా సమీక్షించారు. పంచాయతీరాజ్ కార్యాలయంలో 21 దరఖాస్తులు, జిల్లా వ్యవసాయశాఖలో 8, డీఈవో కార్యాలయంలో 4, ఐటీడీఏ పరిధిలో 10, లీడ్ బ్యాంక్‌లో 6, అటవీశాఖ8, నీటి పారుదలలో 3దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించి వాటిపై సమీక్షించి వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన వసతి గృహాలను దత్తత తీసుకొని ప్రతినెలలో ఒక రోజు వసతి గృహాల్లో నిద్ర చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

స్థానికసంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 10: స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణలో పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లాలోని 20 మండలాల్లో నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగుతాయని, ఎన్నికల నిర్వాహణకు అత్యంత భూమికగా ఆర్‌వోలు, ఏఆర్‌వోలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్‌వోలు, నోటిఫికేషన్ జారీచేసే రోజు నుంచే జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల స్థానాల ఎన్నికకోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసే అన్ని సెట్ల నుక్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నామినేషన్లస్వీకరణ, స్క్రూటీనీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలను అనుగుణంగా పూర్తిపారదర్శకంగా నిర్వహించాలన్నారు.

తీర్థ యాత్రలకు ఆర్టీసీ అద్దె బస్సులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 10: జిల్లాలోని ప్రజలు వివాహ శుభకార్యాలకు తీర్థ యాత్రలకు సురక్షితంగా వెళ్లేందుకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు అందజేస్తామని డిపో మేనేజర్ ఏ.యాదయ్య తెలిపారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సులను అద్దెకు తీసుకోవచ్చునని అన్నారు. ప్రతి కిలోమీటరుపై గతంలో కంటే రూపాయలు 7తగ్గింపు ఉందని, 6గంటలు వెయిటింగ్ చార్జీ కూడా మినహాయింపు ఉంటుందన్నారు. ప్రైవేట్ వాహనాల కన్నా తక్కువ ధరకు ఆర్టీసీ బస్సులు వస్తాయని డ్రైవర్‌కు బత్త ఇవ్వాల్సినవసరం లేదని, మీరు అడిగిన చోట నుంచి ఎక్కడికైనా ఎన్ని గంటలకైనా అద్దెకు తీసుకోవచ్చునని డీఎం తెలిపారు. వివరాలకు నంబర్లకు 7382827637, 9959226288, 8309214790 సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

అభివృద్ధి కోసం కృషిచేయాలి

బల్మూరు, ఫిబ్రవరి10: గ్రామాల అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ పార్టీలకు అతితంగా కృషి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని పోలిశెట్టిపల్లిలో రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. త్వరలో గ్రామంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, అంజి, సునీల్, పరమేశ్, రేణయ్య, బిచ్చన్న ఉన్నారు.

ఎంపీడీవోకు వినతి

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి10: నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం రాయిచేడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కురుమయ్యను ప్రభుత్వం సాధరణ బదిలీలో భాగంగా గ్రామం నుంచి బదిలీ చేయగా సోమవారం గ్రామ యువకులు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని పంచాయతీ కార్యదర్శి కురుమయ్య బదిలీని రద్దు చేయాలని ఎంపీవో మోహన్‌లాల్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు శ్రీనివాసులు, జగదీశ్, అంజి, మధు, శ్రీనూనాయక్, రమేశ్ ఉన్నారు.

అర్హులందరికీ పథకాలకు అందజేస్తాం

మామిళ్లపల్లిలో జీపీ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 : నియోజకవర్గంలో అర్హులందరికీ పథకాలను వర్తింపజేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. మామిళ్లపల్లి, మొల్గరలో ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా స్థానిక మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో మగ్గం పనులు నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో అనంతారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింహరావు, ఎంపీడీవో మోహన్‌లాల్, తాసీల్దార్ ప్రమీల, రమాకాంత్, రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఇంటినిర్మాణ నమూనకు భూమిపూజ

వంగూరు, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూన కోసం ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ భూమిపూజ చేశారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్‌రావు, తాసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో బ్రహ్మాచారి పాల్గొన్నారు.

పాల ప్రాసెసింగ్ విధానంపై అవగాహన

పాల కేంద్రంలో ప్రాసెసింగ్ విధానం తెలుసుకుంటున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 10: స్థానిక ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల డైరీ సైన్స్ విద్యార్థులు, అధ్యాపకుడు ఇంజమూరి దశరథం యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డైరీ, సైన్స్ విద్యార్థులకు పాలప్రాసెసింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఫ్యాట్ అండ్ ఎస్ఎన్ఎఫ్ పరీక్ష, ఉష్ణోగ్రత నియంత్రణ, పాల సేకరణ విధానం తదితర అంశాలపై తెలియజేశారు. అదేవిధంగా పశువుల రోగ నిర్ధారణ ప్రయోగశాలను సందర్శించారు. అక్కడ నట్టల వ్యాధితో బాధపడుతున్న గేదె దూడను పరిశీలించి అవసరమైన చికిత్స అందించారు. కృత్రిమ గర్భధారణ విధానంపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో డైరీ మేనేజర్ యాకన్న, చిల్లింగ్ కంట్రోల్ అధికారి మమత, వెటర్నరీ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రణీత, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఓటరు జాబితా విడుదల

చారకొండలో జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో

చారకొండ, ఫిబ్రవరి 10: రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల కేంద్రంలో ఓటరు జాబితాను ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటరు జాబితాను గ్రామాల వారిగా విడుదల చేసినట్లు చెప్పారు. తుది ఓటరు జాబితాను ఈ నెల16న విడుదల చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, కార్యదర్శులు గణేశ్, శ్రీను పాల్గొన్నారు.

వంగూరు మండలంలో

వంగూరు, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ పరిధి వారిగా ఉన్న ఓటర్ జాబితాను తాసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో బ్రహ్మాచారి ఆవిష్కరించారు. 10ఎంపీటీసీ స్థానాలు ఉండగా వాటికి సంబంధించిన మొత్తం ఓటర్ల జాబితా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, నారాయణ్‌రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 10: మండలంలో ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితాను సోమవారం ఆవిష్కరించారు. మండలంలోని 12ఎంపీటీసీ స్థానాల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మిదేవి విడుదల చేశారు. జాబితాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలో మొత్తం 33,144 ఓటర్లు ఉన్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి10: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 11 ఎంపీటీసీల ఓటర్ల జాబితాను ఎంపీడీవో వెంకట్రాములు ఆవిష్కరించారు. పట్టణంలోని ఆయా గ్రామాల్లో మొత్తం 31501 మంది ఓటర్లు ఉండగా అందులో15794పురుషులు ఉండగా 15707మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఉన్నారు.

వంగూరులో జాబితా విడుదల చేస్తున్న అధికారులు

బాధిత కుటుంబానికి పరామర్శ

వెల్దండ, ఫిబ్రవరి 10: మండలంలోని చొక్కన్నపల్లిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బాలనగర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఆరాధ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయంగా రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలాజీసింగ్, భూపతిరెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, మోతిలాల్, పర్వత్‌రెడ్డి, శ్రీను, తాసీల్దార్ కార్తిక్‌కుమార్ ఉన్నారు.

ఇసుక కొరతను నివారించాలి..

వెల్దండ, ఫిబ్రవరి 10: ప్రభుత్వం ఇసుక కొరతను నివారించాలని కుప్పగండ్ల మాజీ ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, మాజీ సర్పంచ్ మట్ట పరమేశ్ గౌడ్ అన్నారు. సోమవారం ఇసుక కొరత తీర్చాలని తాసీల్దార్ కార్తీక్ కుమార్‌కు మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, జనార్దన్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌కు తరలిన బాధితులు

చారకొండ, ఫిబ్రవరి 10: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి చారకొండ-మర్రిపల్లి వరకు బైపాస్ బాధితులు సోమవారం సీపీఎం జిల్లా నేత బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లారు. ప్రభుత్వం తమకు పునరావాసం కల్పించే వరకు పోరాటం ఆగదని బాధితులు చెప్పారు. తరలిన వారిలో రాజు, కిరణ్, బాల్ నారి, రాములమ్మ, లక్ష్మయ్య, ముత్యాలు ఇతర నాయకులు ఉన్నారు.

కారును ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

ఉప్పునుంతల, ఫిబ్రవరి10: మండల పరిధిలోని లత్తీపూర్ స్టేజీ వద్ద సోమవారం అచ్చంపేట పట్టణానికి చెందిన రాఘవేందర్ తన కారులో హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు వస్తుండగా లత్తీపూర్ సమీపంలో వెనకాల నుంచి వస్తున్న టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ కారును ఢీకొనగా కారు వెనుకభాగం డ్యామేజ్ అయిందని అతడి ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ అన్సారీపై కేసునమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

కారు బోల్తా వ్యక్తికి గాయాలు

ఉప్పునుంతల, ఫిబ్రవరి10: మండలంలోని ఫిరట్వాన్‌పల్లి సమీపంలో సోమవారం ప్రమాదవశాత్తు కారు బోల్తాపడి వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. అచ్చంపేట పట్టణానికి చెందిన శ్రీనివాసులు అచ్చంపేట నుంచి కల్వకుర్తికి పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో అచ్చంపేటకు వస్తుండగా ఫిరట్వాన్‌పల్లి సమీపంలో కారుకు కుక్క అడ్డం రావడంతో కుక్కను తప్పించబోయి బోల్తాపడగా గాయాలయ్యాయని, అచ్చంపేట ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద దవాఖానకు తరలించినట్లు తెలిపారు. భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

లింగాల, ఫిబ్రవరి 10: మండలంలోని ధారారం గ్రామానికి చెందిన పలగొర్ల సత్యం అదృశ్యమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ధారానికి చెందిన సత్యం భార్య ఇందిరమ్మ ఈ నెల 7న కుటుంబ విషయంలో ఇరువురి మధ్య చిన్నపాటి గొడవ జరిగిందని తెలిపారు. మరుసటి రోజు వ్యవసాయ పనులకు వెళ్లి పోయి తిరిగి వచ్చే సరికి భర్త ఆచూకి లభించలేదు. దీంతో భర్త ఆచూకీ కోసం చుట్టూ పక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లభించలేదు. భార్య ఇందిరమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

మృతుడి ఆచూకీ గుర్తింపు

బిజినేపల్లి, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో బయటపడిన మృతదేహం యాదగిరిగా సోమవారం గుర్తించినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వివరాలిలా.. మృతుడు మహబూబ్‌నగర్‌లోని ఎదిర గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతడికి ఇద్దరు భార్యలతోపాటు ముగ్గురు సంతానం కలరని తెలిపారు. గత కొన్నిరోజులుగా బిజినేపల్లిలోని పాడుపడిన పాలబూత్ భవనంలో నివాసం ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు సేకరిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

తాడూరు, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలో సోమవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా మండలంలోని పులిజాలకు చెందిన సురేశ్ డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. దీంతో అతడిని నాగర్‌కర్నూల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా జడ్జి పుట్టపాగ మానిక వెలువరించిన తీర్పు ప్రకారం సురేష్‌కు రూ. 2500 జరిమానతోపాటు 5రోజుల జైలుశిక్ష విధించినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

అనారోగ్యంతో సీపీఐ నాయకుడు మృతి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని సింగోటం గ్రామానికి చెందిన వెంకటస్వామి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బాలనర్సింహ మాట్లాడుతూ వెంకటస్వామి మృతి పార్టీకి తీరని లోటన్నారు. కాగా సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యుడు ఫయాజ్, సింగోటం మాజీసర్పంచ్ ఇందిరా, మండల కార్యదర్శి తుమ్మలశివుడు, యూసుఫ్ సంతాపం ప్రకటించారు.

పనిముట్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు

వ్యవసాయ పనిముట్ల పంపిణీ

అమ్రాబాద్, ఫిబ్రవరి 10 : మండలంలోని జంగం రెడ్డిపల్లి, పెట్రాల్‌చేను, మద్దిమడుగు గ్రామాల్లో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో చెంచులకు వ్యవసాయ పరికరాల పనిముట్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టార్పాలిన్ కవర్స్, పారాలు, గడ్డపారాలు, కొడవళ్లు, గంపలు, చేతిదంతెలు, మాన్వల్‌వీడర్, కొలిమి తదితర పరికరాలను పంపిణీ చేసినట్లు మేనేజర్ ఎండీ ఇస్మాయల్ తెలిపారు. చెంచులు స్వయంగా వ్యవసాయం చేసుకొని ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో పనిముట్లను అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, నందిని చెంచురైతులు మల్లయ్య, బక్క య్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షుడిగా ఆనంద్‌గౌడ్

నియామక పత్రం అందుకుంటున్న ఆనంద్‌గౌడ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 10: బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా కల్వకుర్తికి చెందిన కార్వాంగ ఆనంద్‌గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. జిల్లాధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

గ్రామసభలో చర్చిస్తున్న ఆడిట్ బృందం

వెల్దండ, ఫిబ్రవరి 10: మండలంలోని అజిలాపూర్ పంచాయతీలోని రైతు వేదికలో సోమవారం ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో ఉపాధిహామీ పథకంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ చేశారు. అనంతరం చేసిన పనులు, నిధులపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, టీఏలు సత్యనారాయణ, శివలీల, ఉస్సేన్ కార్యదర్శులు ఉన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీపీఎం నాయకులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 10: కేంద్ర బడ్జెట్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు అన్యాయం జరిగిందని కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన బీజేపీ ప్రభుత్వానికి నిరసనగా సోమవారం హైదరాబాద్‌లో చేపట్టిన మహా ధర్నాకు కొల్లాపూర్ నుంచి సీపీఎం ప్రజా సంఘాల నాయకులు తరలి వెళ్లారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని హితవు పలికారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని ఎన్మన్ బెట్లగ్రామానికి చెందిన మంచాల పుష్ప భర్త రాముడు అనారోగ్యంతో సర్జరీ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకుడు సురేందర్‌రావు గ్రామస్తులతో కలిసి సోమవారం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.5వేలు అందజేశారు. అదేగ్రామానికి చెంద